శ్రీగురుచరిత్ర గ్రంథం ఆవిష్కరణ

రామచంద్రాపురం, మార్చి 14, ప్రభాతవార్త:

రాష్ట్రరాజధాని హైద్రాబాద్‌లోని పుష్పగిరి పీఠంలో ఆధ్యాత్మికవేత్త ఈశ్వరగారి నరహరిశర్మ రచించిన శ్రీగురుచరిత్ర సంక్షిప్తగ్రంథాన్ని పుష్పగిరి పీఠాధిపతి శ్రీవిద్యానందభారతిస్వామి శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రీవిద్యానందభారతిస్వామి మాట్లాడుతూ దైవాన్ని ఏరూపంలో అయినా ఏకాగ్రతతో పూజించి మోక్షం పొందవచ్చన్నారు. త్రిమూర్తిస్వరూపులైన శ్రీదత్తాత్రేయస్వామివారి గురుచరిత్ర పారాయణంచేసి తరించాలని భక్తులకు సూచించారు. సనాతనధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరు తన బాధ్యతగా భావించాలన్నారు. గ్రంథరచయిత ఈశ్వరగారి నరహరిశర్మ మాట్లాడుతూ దత్త సంప్రదాయాన్ని దేశమంతటా వ్యాపింపచేయడానికి శ్రీదత్తకోటినామలిఖితగ్రంథాలను, శ్రీగురుచరిత్రను భక్తులకు ఉచితంగానేపంపిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పుష్పగిరిసంస్థానం ఆడినిస్ట్రేషన్ ఆఫీసర్ పానుగంటి చంద్రమౌళి, దత్తఉపాసకులు నూకల ప్రభాకర్‌శర్మ, కూర చిదంబరం, అష్టకాల రామ్మోహన్, ఈశ్వరగారి రమణ, డాక్టర్ భవానిశ్రీమణి, శుభచరణ్, కనకాచారి, శ్రీపాదశర్మ, బి.కరుణ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవం

కొల్చారం, మార్చి 14, ప్రభాతవార్త:

కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామంలో శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా కన్నులపండగలా నిర్వహించారు. రంగంపేట పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతిస్వామి ఆశీస్సులతో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఉత్సవకమిటీ, గ్రామప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పట్టువస్త్రాలు, అమ్మవారికి పుస్తెమెట్టెలు సమర్పించారు. కళ్యాణం అనంతరం మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చెపట్టారు. ఈకార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు, గ్రామప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

హోలీ ప్రజలజీవితాల్లో రంగులవెలుగులు నింపాలి

-మెదక్ ఆర్డీవో రమాదేవి

హోలీ వేడుకల్లో పాల్గొన్న ఆర్డీవో రమాదేవి

సంగారెడ్డి బ్యూరో, మార్చి 14, ప్రభాతవార్త:

హోలీపండుగ ప్రజలజీవితాల్లో రంగులవెలుగులు నింపాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. హోలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం ఆర్డీవో క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసంబరాల్లో ఆర్డీవో కార్యాలయ సిబ్బందితో కలిసి ఆర్డీవో రమాదేవి పాల్గొని ఆనందోత్సవాలతో రంగులపండుగను జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ.. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒకటిచేసే ఈహోలీపండుగతో ప్రజలందరి జీవితాలలో సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈహోలీపండుగను జిల్లా ప్రజలు అంగరంగవైభవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈవేడుకల్లో ఆర్డీవో రమాదేవి క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులకు మర్యాదపూర్వకంగా రంగుబొట్టు పెట్టారు. అలాగే వారందరూ ఒకరిపై ఒకరు రంగులుచల్లుకున్నారు. అనంతరం అలాయ్‌బలాయ్ తీసుకొని ధూంధాంగా సంబరాలు చేసుకున్నారు.

నేడు ఏడుపాయలకు పాట్నా హైకోర్టు న్యాయమూర్తి

పాపన్నపేట, మార్చి 14, ప్రభాతవార్త:

ఏడుపాయల వనదుర్గాభవానీమాతను దర్శించుకునేందుకు ఈనెల 15న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమచక్రవర్తి హాజరువుతున్నట్లు ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటలకు న్యాయమూర్తి ఆలయానికిచేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చంద్రశేఖర్ పేర్కొన్నారు.

హెచ్ఎండిఏ పరిధిలోకి 5 గ్రామాలు

-ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
-భూముల ధరలకు రెక్కలు

చౌటకూరు మండల పరిషత్ కార్యాలయం దృశ్యం

చౌటకూరు, మార్చి 14, ప్రభాతవార్త:

హైద్రాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) పరిధిని విస్తరిస్తూ రాష్ట్రప్రభుత్వం మూడురోజుల కింద ఉత్తర్వులు (ఎంఎస్ నంబర్ 68) జారీచేసింది. మండలపరిధిలోని ఐదు గ్రామాల(శివంపేట, వెండికోల్, వెంకటకిష్టాపూర్, లింగంపల్లి, కోర్పోల్) మీదుగా రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం కానుండటంతో హెచ్ఎండిఏ పరిధిని విస్తరించింది. ఆర్ఆర్ఆర్ పనులను వేగవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర రోడ్డు,భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రెండురోజుల క్రితం ఢిల్లీలో ఉపరితల రవాణాశాఖమంత్రి నితిన్ గడ్కరీని కలుసుకున్నారు.

-పెరుగనున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం...

ఆర్ఆర్ఆర్ ఏర్పాటుకు ముందే హెచ్ఎండిఏ పరిధిని విస్తరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసినందున ఆయాప్రాంతాల్లో స్థిరాస్తి వ్యాపారం ఊపందుకుంది. ఆయా గ్రామాలో వ్యవసాయ భూములధరలు విపరీతంగా పెరిగాయి. చౌటకూరుమండలంమీదుగా సంగారెడ్డి-నాందేడ్ అకోలా 161 జాతీయరహదారి పరిసర గ్రామాల్లో పుట్టగొడుగుల్లా ప్రయివేటు వెంచర్లు వెలిశాయి. బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. ఆయాప్రాంతాల్లో ఎకరం భూమి ధర 1కోటి రూపాయల నుంచి 3కోట్ల రూపాయల ధర పలుకుతోంది.

సంగారెడ్డి జిల్లాలో ఘనంగా హోలీ సంబరాలు

హోలీ సంబరాలలో పాల్గొన్న సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి బ్యూరో, మార్చి 14, ప్రభాతవార్త:

సంగారెడ్డి జిల్లాలో హోలీపండుగ సంబరాలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలోని ఆయామండలాల పరిధిలోగల గ్రామాలలో ఉదయం నుంచి హోలీ సంబరాలను ప్రారంభించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జరిగిన హోలీ సంబరాలలో యువకులు ఉత్సాహంగా పాల్గొని ఒకరిపై ఒకరు రంగులుచల్లుకున్నారు. డిజె పాటలతో నృత్యాలుచేశారు. సంగారెడ్డి పాత బస్టాండ్ సమీపంలోని రామ్‌మందిరం కమాన్ వద్ద జరిగిన హోలీ సంబరాలలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తన అభిమానులు కార్యకర్తలు మిత్రులకు రంగులుపూసి హోలీ జరుపుకున్నారు. డప్పువాయిద్యాలకు అనుగుణంగా స్టెప్పులు వేశారు. డిజె పాటలకు అభిమానులతో కలిసి స్టెప్పులు వేశారు. గురువారంరాత్రి జరిగిన కామునిదహనం కార్యక్రమంలో జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఆయనతోపాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. హోలీ పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేవిధంగా స్థానిక పోలీసుయంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లుచేసింది. పట్టణంలోని పలువార్డులలో జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ పర్యటించి పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మాధవానంద సరస్వతికి ఆహ్వానపత్రిక అందజేత

సదాశివపేట, మార్చి 14, ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీకృష్ణనగర్‌కాలనీలో నిర్మించిన పంచముఖి ఆంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి హాజరుకావాలని తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి మహారాజ్‌కు ఆలయకమిటీ బాధ్యులు శుక్రవారం ఆహ్వానపత్రికను అందచేశారు. ఈనెల 17వ తారీఖు నుంచి 19వ తేదీవరకు ప్రథమ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలంటూ ఆలయకమిటీ బాధ్యులు మాడుగుల సర్వోత్తమశర్మ, వేణుమాధవ్, మాజీ కౌన్సిలర్ గుండు రవికుమార్, రాములు, వీరేష్, రాము, నాగేష్ తదితరులు స్వామివారికి విన్నవించారు.

కమ్ముకొస్తున్న కరువు...

-ఆశలు ఆవిరి...అడుగంటుతున్న భూగర్భ జలాలు
-వట్టిపోతున్న బోర్లు...వరి పంటను వదిలేస్తున్న రైతులు

నీళ్లు లేక ఎండిన వరి పంట

నారాయణఖేడ్, మార్చి14 ప్రభాతవార్త:

అన్నదాతలే దేశానికి వెన్నెముక.. జై జవాన్, జై కిసాన్ అన్న నినాదాలు నీటిమూటలే అవుతున్నాయి. రోజురోజుకూ పడిపోతున్న భూగర్భ జలాలు. నెర్రలు బారుతున్న వరిపొలాలు.. ఇలా నారాయణఖేడ్ ప్రాంతంలో కరువుఛాయలు కమ్ముకుంటున్నాయి. కళ్లెదుటే పంటలు ఎండు ముఖం పడుతుండడంతో అన్నదాతలు కన్నీరు పెడుతున్నారు. యాసంగిపంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ముఖ్యంగా వరిని సాగు చేసిన రైతులు తమపంటలను కాపాడుకోలేక పడరాని పాట్లు పాటుపడుతున్నారు. రోజురోజుకూ ఆందోళనకరస్థాయికి పడిపోతున్న భూగర్భ జలాలతో బోర్లు నుంచి నీటిధార తగ్గుముఖం పట్టింది. పలుచోట్ల బోర్లు పూర్తిగా వట్టిపోయాయి. బోర్లను నమ్ముకొని వరిని సాగు చేసిన రైతులు భోరుమని విలపిస్తున్నారు. బోరు బాగానే వస్తుంది.. పంట పండుతుందన్న ఆశతో యాసంగిలో వరి సాగు చేసిన రైతుల ఆశలు ఆవిరయ్యాయి. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోరుబావులు వట్టిపోయాయి. పంటను దక్కించుకోవడానికి ఎన్నో రూపాయలు ఖర్చుచేసి మళ్లీ బోర్లు వేయించినా నిరాశేమిగులుతోంది. ఆరుగాలం కష్టపడి పంటలు పండించినా ఫలితం లేకపోయింది. పంటలు కళ్ళముందే ఎండిపోతుంటే దిక్కులు చూస్తూ భోరుమని విలపిస్తున్నారు అన్నదాతలు. పలుచోట్ల కొంతమంది రైతులు ఎండిన పంటను వృథాగా వదిలేస్తున్నారు. మరికొందరు పంటను ఎలా రక్షించుకోవాలని తలలు పట్టుకుంటున్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలోని ఆయా మండలాలలోని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు మొరపెట్టుకుంటున్నారు.

హోలీ సంబరాలలో కలెక్టర్ క్రాంతి వల్లూరు

హోలీ సంబరాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 14, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం హోలీ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. ఈ వేడుకలను రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (టి.జి.ఆర్.ఎస్.ఏ) అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ, ఇలాంటి వేడుకలు ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని పెంచటమే కాకుండా, కార్యాలయంలో సానుకూల వాతావరణాన్ని తీసుకువస్తాయి అని అన్నారు. రెవెన్యూ ఉద్యోగులు, ఇతర శాఖల అధికారులు తదితరులు హోలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

హోలీ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనం

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

హోలీ వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ నగేష్

సంగారెడ్డి బ్యూరో, మార్చి 14, ప్రభాతవార్త:

హోలీ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనం అని జిల్లా అదనపు కలెక్టర్ అదనపు నగేష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులు, సిబ్బందితో కలిసి హోలీసంబరాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ జిల్లాప్రజలందరికీ హోలీపండుగ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు. హోలీ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. హోలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైక్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హోలీ ఒకటని అన్నారు. ప్రజలు హోలీ ఆడిన తదుపరి బావులు, వాగులు, చెరువుల్లోకి స్నానాలకు వెళ్ళొద్దని, సరదా మాటున ప్రమాదంపొంచి ఉందని తగుజాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా తల్లితండ్రులు నియంత్రణ, పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాధరి క్షేత్రంలో అడిషనల్ కలెక్టర్ ప్రత్యేక పూజలు

విద్యాసరస్వతి అమ్మవారిని దర్శించుకుంటున్న అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ దంపతులు

వర్గల్, మార్చి 14, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన వర్గల్‌లోని శ్రీ విద్యాధరి క్షేత్రంలో శుక్రవారం సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు తన కుమారుడు రిషాన్‌కు అన్నప్రాసన చేయించారు. అనంతరం వేద పండితులు గరిమ అగర్వాల్, పల్లవ్ దంపతులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేయడంతో అమ్మవారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు.

గజ్వేల్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

-జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడం సిగ్గుచేటు
-ప్రశ్నించే గొంతు నొక్కితే ఊరుకునేదిలేదు
-మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు

గజ్వేల్, మార్చి 14, ప్రభాతవార్త:

రాష్ట్రగవర్నర్ ప్రసంగంపై మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్‌ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తుంటే దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్‌ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడం సిగ్గుచేటని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరుప్రతాప్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసనతెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే రేవంత్‌రెడ్డి పని అన్నారు. రాజ్యాంగంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కును రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. జగదీశ్వర్‌రెడ్డి ఏమి తప్పుచేశారని, ఎందుకు సస్పెండ్‌చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత, అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విధానాల వల్ల రైతుల యొక్క ఆర్థిక పరిస్థితి వెనుకబడిందన్నారు. నీళ్లు లేక రైతులు హరిగోస పడుతున్నారని, బోర్లు వేసుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలల్లోనే రాష్ట్రంలో సుమారు 448మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ వైస్ చైర్మన్ జకియొద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, పంగ మల్లేశం, గోపాల్‌రెడ్డి, గుంటుకు రాజు, గగిశెట్టి రవీందర్, మర్కంటి కనకయ్య, మామిడిశ్రీధర్, గొడుగు జ్యోతిస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, కటికెశ్రీను, దయానందరెడ్డి, కరీం, బీరయ్య, లతీఫ్ పాల్గొన్నారు.

అల్లాదుర్గంలో ఘనంగా హోలీ వేడుకలు

అల్లాదుర్గం, మార్చి 14, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన అల్లాదుర్గంతోపాటు మండలంలోని గడిపెద్దాపూర్, ముస్లాపూర్, చిల్వర్, మాందాపూర్, ముప్పారం, కాయితంపల్లి, బహిరన్‌దిబ్బ తదితరగ్రామాల్లో శుక్రవారం హోలీవేడుకలను శుక్రవారం ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రమైన అల్లాదుర్గంలోని కాన్సిరాం నగర్‌కాలనీలో మాజీఎంపిటిసి సభ్యురాలు అనురాధ బలరాం ఆధ్వర్యంలో మహిళలు, ముప్పారం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులు పండగను పసందుగా జరుపుకున్నారు.

హోలి వేడుకలు మాజీ ఎంపిటిసి అనురాధ దృశ్యం

బందోబస్తును పరిశీలించిన ఎస్‌పి

పోలీసు బందోబస్తును పరిశీలిస్తున్న ఎస్‌పి పరితోష్ పంకజ్

సదాశివపేట, మార్చి 14, ప్రభాతవార్త:

హోలీ, రంజాన్ మాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని పట్టణంలో సిఐ మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును శుక్రవారం ఎస్‌పి పరితోష్ పంకజ్, డిఎస్‌పి సత్తయ్యగౌడ్‌లు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్‌పి, డిఎస్‌పిలు మాట్లాడుతూ పండుగలను ప్రజలు ఆనందోత్సాహాలతో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. పండగల సందర్భంగా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని గుర్తుచేశారు.

ముద్దాయిపేటలో ఇఫ్తార్ విందు

పుల్‌కల్, మార్చి 14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముద్దాయిపేటలో శుక్రవారం గ్రామ మాజీ సర్పంచ్, జోగిపేట మార్కెట్‌కమిటీ డైరెక్టర్ కమల్‌రెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు. కులమతాలకు అతీతంగా పండగలుజరుపుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఖిజర్ పాషా, సలీం పాషా, జాకీర్ పాష, పాషా పటేల్, మక్సూద్ పటేల్, అలీమోద్దిన్, జావిద్ పాషా, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

తాడిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

నంగునూర్, మార్చి 14, ప్రభాతవార్త:

తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి గీతకార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలపరిధిలోని కొండంరాజుపల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికిచెందిన సల్లూరి మోహన్‌గౌడ్ రోజువారీగా గ్రామ సమీపంలోని తాటిచెట్టు ఎక్కి కల్లుతీస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో వెన్నుపూసకు తీవ్ర గాయమైనట్లు కుటుంబీకులు తెలిపారు. గీత కార్మికుడు చెట్టపై నుంచి పడిన విషయం తెలుసుకున్న కుటుంబీకులు వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కల్లుమీదనే ఆధారపడి అతనికుటుంబం జీవిస్తుందని ప్రభుత్వం గీతకార్మికుడిని ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

కొండపాక, మార్చి 14, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందినట్లు కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఉదయం తిమ్మారెడ్డిపల్లి మదిర సార్లవాడకు చెందిన ఎంకి చంద్రయ్య(60) ఉదయం టీ తాగడానికి ఇంట్లో నుండి బయటకు వెళ్లిన కొద్దిసేపటికే పెద్దశబ్దంరాగా అయన కుటుంబసభ్యులు ఇంట్లోనుండి బయటకు వచ్చిచూడగా కరీంనగర్‌నుండి హెదరాబాద్‌వెళ్లే రాజీవ్ రహదారిపై చంద్రయ్య పడి ఉన్నాడని తెలిపారు. కుటుంబసభ్యులు వెళ్లి అతనిని రోడ్డు ప్రక్కన కూర్చో బెట్టారు. కాగా తలకు, కుడిచేతికి బలమైన గాయాలుకాగా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునిభార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా ప్రత్యక్షసాక్షి చూసినదాని ప్రకారం పల్సర్ బైకు అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి చంద్రయ్యను ఢీ కొట్టినట్లు మృతునిభార్య తెలిపిన్నట్లు ఆయన వివరించారు.

వాహనం అదుపు తప్పి ఒకరు మృతి

కొండపాక, మార్చి 14, ప్రభాతవార్త:

వాహనం అదుపుతప్పి కిందపడగా గాయాలై ఒకరు మృతిచెందిన సంఘటన కుకునూరుపల్లి మండలపరిధిలోని తిప్పారంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు... గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన మంద స్వామి(40) తన అత్తగారి గ్రామంలో బోనాల పండుగకు ఈ నెల 12న తనభార్య, ఇద్దరుపిల్లలతో కలసి వెళ్లాడని తెలిపారు. పండుగ అయిపోయిన తర్వాత తన ఎక్స్ ఎల్ వాహనంపై ఒక్కడే తన స్వగ్రామం అహ్మదీపూర్‌కు తిరిగివెళ్తున్న క్రమంలో తనవాహనం అతివేగంగా నడుపుతూ తిప్పారం సమీపంలోని సిరామిక్ పైపుల కంపెనీ వద్దకు చేరుకోగానే వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రక్కనున్న గుంతలోపడి తీవ్ర గాయాలు కాగా సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు గజ్వేల్ అసుపత్రికి తరలించారు. తలకు బలమైన గాయాలు కావడంతో మెరుగైనచికిత్సకోసం గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా మృతిచెందినట్లు తెలిపారు. మృతుని తల్లి మంద భూమవ్వ ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

చేపలు పట్టేందుకు వెళ్లి వ్యక్తి మృతి

న్యాల్‌కల్, మార్చి 14, ప్రభాతవార్త:

మండలపరిధిలోని హద్నూర్ గ్రామంలోని పెద్దచెరువులో చేపలు పట్టేందుకు వెళ్లినవ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతిచెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ చల్లా రాజశేఖర్ కథనం ప్రకారం... ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. హద్నూర్ గ్రామానికి చెందిన వడ్డే వెంకట్ గ్రామంలోని చెరువులో చేపలు పట్టేందుకు వెళుతున్నట్లు ఈ నెల 12న వెళ్లిన వ్యక్తి రాత్రికి ఎంతకూ ఇంటికి తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామంతోపాటు బంధువులు, సన్నిహితులవద్ద వెతికినా ఆచూకీ కానరాలేదన్నారు. శుక్రవారంఉదయం 9గంటలప్రాంతంలో చెరువులో మృతదేహం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు శవాన్ని చెరువులో నుంచి వెలికితీయగా మృతదేహం వెంకట్‌దిగా గుర్తించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చల్లా రాజశేఖర్ వివరించారు.


శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో చండీహోమం

శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో చండీహోమం

బేగంపేట మార్చి 14, ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా చండీహోమం నిర్వహించారు. హోమంలో పాల్గొనేందుకు జంట నగరాల పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచి ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు అమ్మ వారిని దర్శించుకుని అనంతరం హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సురిటి కామేశ్వర్, మాజీ ధర్మ కర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీతో పాటు అన్నదాన సంతర్పణ చేసారు.

చందానగర్ శివార్లలో 6.47 కేజీల గంజాయి పట్టివేత

ఐదు సెల్‌ఫోన్లు,ఆరుగురిని పట్టుకున్న ఎస్‌టీఎఫ్ అధికారులు

శేరిలింగంపల్లి, మార్చి 14 ప్రభాతవార్త
శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని చందానగర్ శివారు ప్రాంతంలో జోరుగా కొనసాగుతున్న గంజాయి అమ్మకాలపై ఎస్‌టీఎఫ్ అధికారులు పంజావిసిరారు. శుక్రవారం ఎస్‌టీఎఫ్ అధికారుల దాడుల్లో దాదాపు నాలుగు లక్షల విలువ చేసిన 6.47కేజీల గంజాయిని పట్టుకున్నారు. మహారాష్ట్ర నుంచి రైల్‌లో తీసుకువచ్చిన గంజాయిని ఆరుగురు వ్యక్తులు పంచుకుంటున్న సమయంలో ఎస్‌టీఎఫ్, టీం. బిక్షారెడ్డి,ఎస్సై బాలరాజు బృందం కలిసి దాదాపు 93 గంజాయి పాకెట్లను కేజీ చొపున ఉండే రెండు గంజాయి బెండిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఐదు సెల్‌ఫోన్లతో పాటు నిందితులు విన్ని, బిక్షు,చంటి,క్రాంతి, నిఖిల్,సాయికిరణ్‌లను అరెస్ట్‌చేశారు. నిందితులతో పాటు గంజాయిని శేరిలింగంపల్లి ఎక్సైస్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.
కాగా గంజాయిని పట్టుకున్న ఎస్‌టీఎఫ్ టీంలో సీఐ,ఎస్‌ఈలతో పాటు కానిస్టేబుల్స్ సంతోష్,యాదగిరి, హనీఫ్,లక్ష్మణ్, సాయికిరణ్,శంకర్‌లు ఉన్నారు.
గంజాయిని పట్టుకున్న ఎస్‌టీఎఫ్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్‌రెడ్డితో పాటు టీం లీడర్ ప్రదీప్‌రావులు అభినందించారు.

టారిఫ్ మారితే ..జీరో బిల్లు కట్ ..!

- భారీగా పెరుగుతున్న గృహ విద్యుత్ వినియోగం
- గిర్రున తిరుగుతున్న ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు
- గ్రేటర్‌లో 60 లక్షలకు పైగా విద్యుత్ కనెక్షన్లు
- ప్రస్తుతం 10 లక్షలకు పైగా కనెక్షన్లకు గృహజ్యోతి వర్తింపు

హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త:
శివరాత్రి తర్వాత చలి తీవ్రత తగ్గిపోయింది. పగటిఉష్ణోగ్రతలు ఇప్పటికే 35 డిగ్రీలు దాటింది. భగ్గున మండుతున్న ఎండలకు ఉక్క పోత తోడైంది. ఉపశమనం కోసం సిటిజన్లు పేద, మధ్య తరగతి కుటుంబాలు సైతం ఏసీలు, కూలర్లు కొనుగోలు చేస్తున్నాయి. ఇప్పటికే రిఫ్రిజిరేటర్, వాటర్ హీటర్, మిక్సీ, టీవీ, ఫ్యాన్ వాడకంతో నెలకు 120 నుంచి 150 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించేవారు.. తాజాగా ఏసీలు, కూలర్లు వినియోగించనుండటంతో మీటర్ రీడింగ్ గిర్రున తిరుగుతుంది. నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వారికి ప్రభుత్వం 2024 మార్చి నుంచి జీరో విద్యుత్ బిల్లులు(గృహజ్యోతి పథకం) జారీ చేస్తున్న విషయం తెలిసిందే. గ్రేటర్లో 60 లక్షలకుపైగా విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో ఇప్పటి వరకు 10,03,286 కనెక్షన్లు మాత్రమే జీరో బిల్లుకు అర్హత పొందారు. వీరు ప్రతి నెలా 89.39 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగిస్తుండగా, ఇందుకు సంబంధించిన రాయితీ మొత్తం రూ.38.62 కోట్లు ప్రభుత్వం డిస్కంకు చెల్లిస్తోంది. ఇక నుంచి రోజువారీ విద్యుత్ పొదుపు చర్యలు చేపట్టకపోతే...నిర్దేశిత టారిఫ్ దాటి ఇప్పటివరకు పొందిన జీరో బిల్లును కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

పొదుపుగా వాడితేనే..

ప్రస్తుతం అన్ని ఇళ్లల్లో ఎల్‌ఈడీ బల్బులు వినియోగిస్తున్నారు. ఇప్పటికీ కొందరు పాతకాలం ఫ్లోరోసెంట్ ట్యూబ్‌లైట్లే వాడుతున్నారు. వీటి సామర్థం 40 వాట్స్ ఉండడంతో విద్యుత్ విని యోగం మరింత పెరిగే అవకాశముంది. దీని దృష్ట్యా ఎల్‌ఈడీ ట్యూబ్‌లైట్లు మేలు. ఏసీలు 24 నుంచి 29 డిగ్రీల మధ్య ఉపయోగిస్తేనే చల్లదనంతో పాటు బిల్లు ఆదా అవుతుంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఇన్‌వర్టర్‌తో కూడిన ఏసీలు అందుబాటులో ఉన్నాయి. గది చల్లబడగానే ఆటోమెటిక్‌గా ఏసీ ఆగిపోతుంది. వీటితో కొంత విద్యుత్తు వినియోగం తగ్గే అవకాశముంది. సాధారణ ఏసీలు కరెంటు పోయి వచ్చినప్పుడు పునఃప్రారంభమయ్యే సమయంలో లోడ్ పెరిగిపోతుంది. ఇది విద్యుత్తు సరఫరా వ్యవస్థపై భారంపడుతుంది. వేసవికి ముందే ఏసీలను మెకానిక్‌తో తనిఖీ చేయించాలి. ఫిల్టర్లు శుభ్రం చేయించడంతోపాటు గాలి ఫ్లోటింగ్‌ను పరిశీలించాలి. సీజన్ మేరకు ఫ్రిజ్‌లో ఫ్రీజర్ దశలు మారుస్తూ ఉండాలి. వేసవిలో ఎక్కువ ఉంచినా మిగిలిన కాలాల్లో తగ్గించుకోవాలి.మంచు పొరలు పావు వంతు పెరిగినట్లు గమనిస్తే వెంటనే డీఫ్రాస్ట్ అనే ఆప్షన్‌తో తొలగించాలి.

ఏసీలు, ఫ్యాన్లు, కూలర్లు, ఎల్‌ఈడీ బల్బులు, రిఫ్రిజిరేటర్లు తదితర విద్యుత్తు గృహోపకరణాలు బీఈఈ రేటింగ్ 1 నుంచి 5 స్టార్లతో విక్రయిస్తున్నారు. వీటిలో 5 స్టార్ ఉంటే విద్యుత్ వినియోగం తగ్గి బిల్లు ఆదా అవుతుంది. అవసరం లేని సమయంలో కంప్యూ టర్లు, టీవీలు, ఫ్యాన్లు స్విచ్చాఫ్ చేయాలి. ఫోన్ ఛార్జింగ్ పూర్తయ్యాక ఛార్జర్‌ను ప్లగ్ నుంచి తొలగించాలి.

ఉరిమే ఉత్సాహం..

రంగు పడే..మది మురిసే

హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త
హోలీ..రంగుల కేళీ. నగరంలో హోలీ ఉత్సవాలు మురిపెంగా సాగాయి. రంగుల హరివిల్లులు.. కేరింతల నడుమ హోలీకేళి కొనసాగింది. శుక్రవారం వేడుకలు ధూంధాంగా జరిగాయి. క్లబ్‌లు, కన్వెన్షన్ సెంటర్లు, హోటళ్లు, రిసార్టులు, ఫంక్షన్ హాళ్లలో రంగులు సందడి కనిపించింది. సెలబ్రిటీ డీజేలు, పలువురు సినీతారలు వేడుకల్లో భాగస్వామ్యం అయ్యారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని డీజే ధనుల నడుమ సంగీతానికి లయబద్ధంగా నృత్యాలు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. కాలనీలు, బస్తీలలో అనేక ప్రాంతాలలో హోలీ ఫుల్ జోష్‌లో ఆడారు.ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని సంబురాల్లో మునిగితేలారు. యువత, చిన్నాపెద్దా కేరింతలు కొట్టారు. అందరూ రంగుల్లో మునిగితేలారు. అంతా ఇంద్రధనుస్సు వర్ణాలలో తడిసి ముద్దయ్యారు.ఆనందోత్సవాల మధ్య హోలీ వేడుకలను జరుపుకున్నారు. మరి కొందరు మిఠాయిలు పంచుతూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

20 నుంచి సెపక్ తక్రా వరల్డ్ కప్ 2025

పాల్గొననున్న 20 దేశాల మహిళలు, పురుషుల జట్లు

హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:
ఈనెల 20 నుంచి 25వ తేదీ వరకు బీహార్ రాష్ట్ర రాజధానిలో సెపక్ తక్రా వరల్డ్ కప్ 2025 పోటీలు జరుగుతాయని ఇంటర్నేషనల్ సెపక్ తక్రా ఫెడరేషన్ వైఎస్ ప్రెసిడెంట్ ఎస్ఆర్ ప్రేం రాజ్, సెపక్ తక్రా అసోసియేషన్ ఆల్ ఇండియా సెక్రటరీ, స్టేట్ ప్రెసిడెంట్ సురేష్‌కుమార్ వివరించారు. పాట్నాలోని పాటలీపుత్ర స్టేడియంలో మార్చి 25వరకు పోటీలు జరుగుతాయని, ప్రపంచంలోని 20 దేశాల మహిళలు, పురుషుల జట్లు పాల్గొంటున్నాయని, ఈ పోటీలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ప్రారంభిస్తారని, తెలంగాణ రాష్ట్రం నుంచి మల్కాజిగిరి లోకసభ సభ్యుడు ఈటెల రాజేందర్ హాజరవుతారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 20 దేశాల నుంచి మహిళలు, పురుషుల జట్లు పోటీపడబోతున్నాయని అన్నారు. దేశంలో సెపక్ తక్రాకు పెరుగుతున్న ప్రజాదరణ ప్రాముఖ్యతను ప్రదర్శిస్తున్నామని తెలిపారు. టీమ్ ఈవెంట్, రేగు ఈవెంట్, డబుల్ ఈవెంట్, క్వాడ్ ఈవెంట్ నాలుగు విభాగాలలో మ్యాచ్ లను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రత్యేకమైన క్రీడలో అథ్లెట్లు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, పోటీ స్ఫూర్తిని పెంపొందించడానికి ఒక వేదికను అందించడం ఈ ఛాంపియన్షిప్ లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఛాంపియన్‌షిప్ నిర్వహణలో ఇంట ర్నేషనల్ సెపక్ తక్రా ఫెడరేషన్, ఆల్ ఇండియా అసోసియేషన్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా సురేష్ ప్రశంసించారు.ఈ పోటీలకు సహకరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం దేశానికి గర్వకారణమనీ, ఇది మరింత మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుం దని సురేష్ అన్నారు.


సెపక్ తక్రా వరల్డ్ కప్ 2025 పోటీలకు ఈటల రాజేందర్‌ను ఆహ్వానిస్తున్న ప్రేంరాజ్, సురేశ్

-పండుగలు పరస్పరం సోదరభావాన్ని పెంపొందిస్తాయి
కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి

గోషామహల్, మార్చి 14 ప్రభాతవార్త: పండుగలు పరస్పరం సోదర భావాన్ని పెంపొందిస్తాయని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి జి.కావ్యరెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్‌మైదానంలో కౌబాయ్ ప్రొడక్షన్, నిర్వాహకులు సప్పడి రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో హోలీ సంబురాలు నిర్వహించారు. వేడుకల్లో ఆమె పాల్గొన్ని మాట్లాడుతూ జీవితంలో హోలీ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. రకరకాల రంగుల వలె అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తూ ఆర్థిక సౌలభ్యం సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో నగర శివారు ప్రాంతాలనుంచి వందలాది యువతీ, యువకులు మహిళలు పెద్దఎత్తున్న పాల్గొన్ని రంగులు చల్లుకున్నారు

హోలీ వేడుకల్లో పాల్గొన్న కిషన్‌రెడ్డి సతీమణి జి.కావ్యరెడ్డి

ఎండలు.. జర జాగ్రత్త

- పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను వదిలేయవద్దు
- ఎండాకాలంలో వాహనాల్లో వేడి ప్రమాదకరం
- మధ్యాహ్నం 12-3 గంటల మధ్య బయటకు రావద్దు
- దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా నీరు తాగాలి

హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త
తీవ్రమైన ఉష్ణోగ్రతలు, వడగాల్పుల సమయంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రత్యేకంగా పలు సూచనలు చేస్తున్నారు. దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలని, దాహం వేసేవరకు వేచిచూడడం మంచి సూచిక కాదని పేర్కొంటున్నారు. పార్క్‌చేసిన వాహనాల్లో పిల్లలను లేదా, పెంపుడు జంతువులను వదిలి వెళ్లవద్దనీ, వాహనం లోపల ఉష్ణోగ్రత ప్రమాదకరంగా మారవచ్చని హెచ్చరిస్తున్నారు. బయటకు వెళ్లేప్పుడు తాగునీటిని వెంట తీసుకెళ్లాలి. ఓరల్ రీహైడ్రేషన్ సాల్యూషన్(ఓఆర్ఎస్)ను వినియోగించాలి. నిమ్మరసం, మజ్జిగ, లస్సీ వంటి ఇంట్లో తయారుచేసిన పానీయాలు, ఉప్పు కలిపిన పండ్ల రసాలను తీసుకోవాలి. పుచ్చ, కర్బూజ, ఆరెంజ్, ద్రాక్ష, వంటి అధిక నీటి కంటెంట్ ఉన్న సీజనల్ పండ్లు, కూరగాయలను తినాలి.అలాగే పైనాపిల్, దోసకాయ, పాలకూర లేదా ఇతర స్థానికంగా లభించే పండ్లు, కూరగాయలు తినాలని సూచించింది. సన్నని వదులుగా ఉండే కాటన్ వస్త్రాలను ధరించడం మంచిది. గొడుగు, టోపీ, టవల్ వంటి ఇతర సాంప్రదాయ పద్ధతుల్లో తలను ఎండ వేడి నుంచి రక్షించుకోవాలి. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు బూట్లు లేదా చెప్పులు తప్పనిసరిగా ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- బాగా వెంటిలేషన్ ఉన్న చల్లని ప్రదేశాల్లో ఉండాలి. ప్రత్యక్ష సూర్యకాంతి, వేడిగాలులను నిరోధించాలి.పగటిపూట కిటికీలు,కర్టెన్లను మూసి ఉంచాలి.
- ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే బయటకు వెళ్లేలా ప్రణాళిక రూపొందించుకోవాలి.
- అనారోగ్యంతో ఉన్నవారు ఎండాకాలంలో ఇతరులకన్నా ఎక్కువ ప్రమాదంలో ఉంటారు. వీరు అదనపు శ్రద్ధతీసుకోవాలి. ముఖ్యంగా శిశువులు, చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఆరుబయట పనిచేసే వ్యక్తులు, మాన సిక వ్యాధి ఉన్న వ్యక్తులు, శారీరకంగా అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు, గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఒంటరిగా నివసించే వృద్ధులు లేదా అనారోగ్యంతో ఉన్న వారి ఆరోగ్యాన్ని ప్రతి రోజూ పర్యవేక్షించాలి.
- శరీరాన్ని చల్లబరచడానికి ఫ్యాన్, తడిబట్టలను ఉపయోగించాలి.
- మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల మధ్య బయటకు రావొద్దు. ఒకవేళ వచ్చినా ఎండలో శారీరకమైన కఠినమైన పనులు చేయకూడదు.
- తీవ్రమైన ఎండ సమయంలో వంట గదిలో వంట చేయకూడదు. ఒకవేళ చేయాల్సి వస్తే వంటిల్లు వెంటిలేషన్ ఉండాలి, వెంటిలేట్ చేయడానికి తలుపులు, కిటికీలను తెరవాలి.
- ఆల్కహాల్, టీ, కాఫీ, శీతల పానీయాలు, పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను తీసుకోకూడదు. ఇవి శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపు తిమ్మిరికి కారణం కావచ్చు.
- ఆరు బయట పనిచేసే కార్మికుల కోసం పని ప్రదేశంలో చల్లని తాగునీటిని దుబాటులో ఉంచాలి. ప్రతి 20 నిమిషాలకు ఒక గ్లాసు నీరు తాగాలని వారికి చెప్పాలి.
- సాధారణ మానవ శరీర ఉష్ణోగ్రత 97.5ని ఫారిన్‌హీట్ నుండి 98.9ని ఫారిన్ హీట్ ఉండాలి.

హోలీ వేడుకల్లో గంజాయితో తయారు చేసిన
కుల్ఫీ, ఐస్‌క్రీమ్ పట్టుకున్న స్పెషల్ టాస్క్‌ఫోర్స్

అఫ్జల్‌గంజ్, మార్చి 14 ప్రభాతవార్త: హోలీ వేడుకల్లో గంజాయితో తయారుచేసిన కుల్ఫీ,ఐస్‌క్రీమ్‌తోపాటు గంజాయిబాల్స్‌ను అమ్మకాలు చేస్తున్న ముఠాను స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. హోలీ పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ మహానగరంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు విభిన్న రీతిలో హోళీ సంబురాలు చేసు కుంటారు. లోయర్ దూల్‌పేట్‌లోని మచిలిపురాలో కుల్ఫీ, ఐస్‌క్రీమ్, బర్ఫీ, స్వీటులో సీల్వర్ కోటెడ్ బాల్స్‌లో గంజాయి వినియోగిస్తూ సంబురాలు జరుపుకొన్నారు. సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌టిఎఫ్ పోలీసులు దాడులు నిర్వహించి నిందితులను అరెస్ట్ చేశారు. 100 కుల్ఫీ, 72 బర్ఫీ స్వీట్లు, సిల్వర్ కొటెడ్ బాల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. కుల్ఫీ, ఐస్‌క్రీమ్ విక్రయించే సత్యనారాయణసింగ్, గంజాయితో వీటిని తయారులు చేసినట్లు పోలీసులు గుర్తించారు. గంజాయి బర్ఫీ, చాకెట్లను స్వాధీనం చేసుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి అభినందించారు.

అక్రమ మద్యం విక్రయిస్తున్నవారిపై కేసు నమోదు
మద్యం బాటిళ్లు స్వాధీనం

మద్యం విక్రయిస్తున్నవారినుంచి మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

చిక్కడపల్లి, మార్చి 14 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసిన సంఘటన చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. హోలీ పండుగల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్యం షాపులను మూసివేయాలని స్పష్టమైన ఆదేశాలున్నా కూడా కొంతమంది బ్లాక్‌లో మద్యాన్ని అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు బాగ్‌లింగంపల్లిలో అక్రమంగా మద్యం అమ్ముతున్న అంబర్‌పేటకు చెందిన జావీద్‌ఖాన్,, అచ్చయ్యనగర్‌కు చెందిన సయ్యద్ సాజిద్, బాగ్‌లింగంపల్లికి చెందిన కుమ్మరి శివకుమార్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద 24 క్వార్టర్ బాటిల్స్(విస్కీ), 53 క్వార్టర్ బాటిల్స్(విస్కీ)లను స్వాధీనపరచుకొని ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ పర్యవేక్షణలో అడ్మిన్ ఎస్ నాగరాజు కేసులు నమోదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

జగదీశ్వర్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి
మాదిగ హక్కుల దండోరా

గన్‌ఫౌండ్రి, మార్చి 14ప్రభాతవార్త: అసెంబ్లీ సాక్షిగా స్పీకర్‌గా దళితుడు ఉన్నందుకే అనుచిత వ్యాఖ్యాలు చేస్తూ స్పీకర్ పదవిని అనుమానించిన మాజీ మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని వెంటనే శాసనసభ పదవిని నుంచి బర్తరఫ్ చేయాలని మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్‌మాదిగ డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ దళితుడ్ని ముఖ్యమంత్రి చేస్తానన అని చెప్పి చేయకుండా మాట తప్పినచరిత్ర బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ది అన్నారు.ప్రస్తుతం స్పీకర్ పదవిలో ఉన్నటువంటి దళితుడిన్ని స్పీకర్‌ను చులకన భావంతో సభా సంప్రాదాయాలను గౌరవించకుండా అవమానపర్చిన శాసనసభ్యులు జగదీశ్వర్‌రెడ్డిని చట్టసభలో ఉండే అర్హతలేదన్నారు.అధినేత కెసిఆర్ బాట లో బిఆర్ఎస్ శాసన సభ్యులు నడుస్తున్నారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే శాసన సభ్యుడిగా జగదీశ్వర్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని దండు సురేందర్‌మాదిగ డిమాండ్ చేశారు.

హీరో బాలకృష్ణ ఇంటి ఫెన్సింగ్‌ను ఢీకొట్టిన కారు

పంజగుట్ట, మార్చి 14 (ప్రభాతవార్త): టాలీవుడ్ సీనియర్ నటుడు నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు శుక్రవారం తెల్లవారుజామున ఓ కారు బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 1లో వేగంగా వచ్చిన ఓ కారు బాలయ్య ఇంటి ముందున్న ఫెన్సింగ్‌ను ఢీకొట్టింది. కారు మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్45 మీదుగా చెక్ పోస్ట్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బాలకృష్ణ ఇంటి ముందున్న ఫెన్సింగ్‌తో పాటు కారు ముందు భాగం ధ్వంసమయ్యాయి. అయితే, డ్రైవర్ అతివేగంతో పాటు నిద్రమత్తే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదం గురించి పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. కారు నంబర్ ఆధారంగా ప్రమాదం చేసిన వారిని ఇప్పటికే గుర్తించారు. అతివేగంగా కారు నడిపి ప్రమాదం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

లలిత జ్యువెలరీలో బంగారం మాయం

పంజగుట్ట, మార్చి 14 ప్రభాతవార్త: లలిత జ్యువెలరీలో బంగారం మాయమైన సంఘటన పంజగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం.. శుక్రవారం లలిత జ్యూయలరీ షాప్‌కు ఓ ఆగంతకుడు బంగారు నగలు కొనడానికి వచ్చాడు.ఆ సమయంలో షాపు సేల్స్‌మెన్ బంగారు కాయిన్‌లు చూపించాడు.ఈ సమయంలో ఆగంతకుడు బంగారు కాయిన్ స్థానంలో వెండి బిళ్ళకు బంగారు పూత పూసి మోసం చేశాడు. తర్వాత విషయం తెలుసుకున్న షాపు వారు సీసీ కెమరాలో చూడగా బంగారం బయట పడింది. దీంతో ఈ విషయమై పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ పుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త : బైసాకి దాబా ముందు గుర్తు తెలియని వాహనం ఢీకొని టీవీఎస్ ఎక్సెల్‌పై వెళ్తున్న ఒరిస్సాకు చెందిన ప్రకాష్ సాహు(25) మృతి చెందినాడు. ఆక్సిడెంట్ శుక్రవారం సుమారు 3:30 గంటల సమయంలో జరిగింది. మృతుడు ఒరిస్సా నుండి మూడు సంవత్సరాల క్రితం హైదరాబాద్ వచ్చి లేబర్‌గా పనిచేస్తున్నాడు. మృతిని భావ ఫిర్యాదు మేరకు పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పల్లవి రెస్టారెంట్‌లో భారీ అగ్ని ప్రమాదం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 14, ప్రభాతవార్త : కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున వివేకానంద నగర్‌లోని పల్లవి రెస్టారెంట్లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రెస్టారెంట్లో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో భయభ్రాంతులకు గురైన స్థానికులు.. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించారు. మంటలు చెలరేగడానికి గల కారణాలపై ఆరా తీశారు. రెస్టారెంట్లో కస్టమర్లు లేని సమయంలో అగ్ని ప్రమాదం జరగడంతో పెను ప్రమాదంతో తప్పింది. దీంతో అధికారులు, రెస్టారెంట్ యజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం భారీగానే జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వివేకానంద నగర్‌లోని పల్లవి రెస్టారెంట్లో అగ్నిప్రమాద దృశ్యం

జిల్లాలో ఘనంగా హోలీ సంబరాలు

బిజెపి కార్యాలయంలో హోలీ సంబరాలు

హోలీ సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

సంబరాల్లో పాల్గొన్న కౌన్సిలర్ శోభరఘురామ్

సిద్దిపేట, ప్రభాతవార్త, ప్రతినిధి:
జిల్లాలోని అయామండలాలలో, పట్టణాలలో శుక్రవారం హోలీపండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నపెద్ద తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. ఉదయంనుంచి మధ్యాహ్నంవరకు రంగులుచల్లుకున్నారు. గ్రామీణప్రాంతాల్లోసైతం హోలీ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు.

బిజెపి కార్యాలయంలో హోలీ సంబరాలు...
జిల్లాకేంద్రంలోని బిజెపికార్యాలయంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ముదిరాజ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీశ్రేణులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు వంగ రామచంద్రారెడ్డి, గుండ్ల జనార్ధన్, తొడుపునూరి వెంకటేశం, పత్రి శ్రీనివాస్యాదవ్, నరేష్, రాధ, వెంకట్, సునీల్, నరేష్, కృష్ణ, శ్రీనివాస్, ఉమాపతి, కనకరాజు, తాటికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్పార్టీ క్యాంపు కార్యాలయంలో...
జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్పార్టీ క్యాంపుకార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలతో కలిసి హోలీ సంబరాల్లో భాగంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు కలీం, ఎల్లం యాదవ్, మంద పాండు, లక్ష్మీ, పూజల గోపీకృష్ణ, మహిపాల్రెడ్డి, ఎర్ర మహేందర్, వనజ, రజిని, ప్రవీణ్, సాంబమూర్తి, జనార్ధన్రెడ్డి, రాకేష్యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హోలీ ఉత్సవాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్...
హోలీపండుగ సందర్భంగా సిద్దిపేటపట్టణంలో మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు కౌన్సిలర్లతోకలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. అలాగే పట్టణంలో 39వవార్డులో కౌన్సిలర్ దీప్తి నాగరాజు ఆధ్వర్యంలో ఈకో ఫ్రెండ్లీ రంగోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు పాల్గొన్నారు. వార్డుప్రజలతోకలిసి హోలీ సంబరాలలో పాల్గొన్నారు.

42వ వార్డులో ఘనంగా హోలీ సంబరాలు...
జిల్లా కేంద్రంలోని 42వ వార్డులో కౌన్సిలర్ కాటం శోభరఘురామ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, పెద్దలతో కలిసి హోలీ సంబరాలలో పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు.

చిన్నకోడూరులో..
చిన్నకోడూరు మండలపరిధిలోని ఆయాగ్రామాల్లో హోలీసంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నకోడూరులో నిర్వహించిన హోలీ సంబరాలలో అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా హోలి వేడుకలు
-రాజారామ్ తండాలో జగన్నాథ్పూరి ఆలయ పీఠాధిపతి

హోలీవేడుకల్లో జగన్నాథ్పూరి ఆలయపీఠాధిపతి జైరాం పండామహారాజ్

కంగ్టి, మార్చి 14, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన కంగ్టితోపాటు ఆయా గ్రామాల్లో, గిరిజన తండాల్లో శుక్రవారం హోలి వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రాజారాంతండాలో జరిగిన హోలివేడుకలకు జగన్నాథ్పూర్ ఆలయ పీఠాధిపతి జైరాం పండా మహారాజ్ పాల్గొని తండా వాసులతో కలిసి నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ పండగను పసందుగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ పండగలను ఘనంగాజరుపుకోవాలని సూచించారు. అనునిత్యం ప్రతి ఒక్కరు దైవాన్ని స్మరిస్తూ ఆధ్యాత్మిక, పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని తండా వాసులకు సూచించారు.

మార్కెట్ యార్డులో ఘనంగా హోలీ సంబరాలు

హోలీ వేడుకల్లో పాల్గొన్న టిపిసి సభ్యులు చంద్రం

సిద్దిపేట రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:
జిల్లాకేంద్రంలోని మార్కెట్ యార్డులో టిపిసిసి సభ్యులు, బిఎన్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం హోళీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. హోళీ సంబరాలలో భాగంగా ఒకరిపై ఒకరు రంగులుచల్లుకుంటూ హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కులాలు, మతాలకు అతీతంగా హోళీ సంబరాలు జరుపుకోవడం సంతోషం ఉందన్నారు. సంబరాలలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లిలో ఘనంగా హోలీ వేడుకలు
మునిపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన మునిపల్లితో పాటు మండలంలోని కంకోల్, బుదేరా, ఖమ్మంపల్లి, పెద్ద చెల్మెడ, బుసారెడ్డిపల్లి, మాల్లికార్జునపల్లి, అంతారం, తాటిపల్లి, పెద్దలోడి, చీలపల్లి, ముక్తాక్యాసారం, గోప్లారం, పొల్కంపల్లి, లింగంపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం హోలి వేడుకలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే చిన్నా పెద్ద తేడా లేకండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలను సంబరంగా చేసుకున్నారు.

పల్లెల్లో ఘనంగా హోలీ సంబరాలు

చౌటకూరులో కామదహనం చేస్తున్న దృశ్యం

చౌటకూరు, మార్చి 14, ప్రభాతవార్త:
పుల్కల్, చౌటకూరు మండలాల్లో శుక్రవారం హోలి పండగను పసందుగా ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం గ్రామాల్లో చిన్నా పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గురువారం రాత్రి కామదహనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. కామదహనం చల్లారాక బడిదను ప్రజలు భక్తి శ్రద్ధలతో తీసుకుని ఇండ్లకు చేరుకున్నారు. చిన్నారులు, పశువుల అనారోగ్యానికి గురైన సందర్భంగా కాముడి బూడిదను నుదుటన రాస్తే రోగాల నుంచి కోలుకోవడం ఖాయమని ప్రజలు నమ్మకం. రంగులు చల్లుకుని ఆనందంగా పండగను జరుపుకున్న యువకులు మంజీరా నదికి చేరుకుని స్నానాలు ఆచరించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణానికి చెందిన వారు మండల పరిధిలోని శివంపేట వంతెన కింద మంజీర నదిలో స్నానాలు ఆచరించారు.

కులమతాలకు ప్రతీక సిద్దిపేట
-సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు

హోలీ సంబరాలలో పాల్గొని మాట్లాడుతున్న దృశ్యం

సిద్దిపేట అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త:
మతం పేరుతో దేశ ప్రజలను బిజెపి మోసం చేస్తుందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన హోళీ సంబరాలలో పాల్గొని మాట్లాడారు. ఎన్నో యేండ్లుగా కులమతాలకు ప్రతీక సిద్దిపేట నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఆలకుంట మహేందర్, గ్యాదరి మధు, గాయజుద్దీన్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

రంగు మెరిసే.. మోము మురిసే...
నారాయణఖేడ్, మార్చి 14 ప్రభాతవార్త:
నారాయణఖేడ్ మండల పరిధిలోని లింగాపూర్, హనుమంతరావు పేట, తుర్కపల్లి, వెంకటాపూర్, రుద్రారం, పైడిపల్లి, అబ్బెంద, తిమ్మాపూర్ గ్రామాలతో పాటు నారాయణఖేడ్ పట్టణంలోని పలుకాలనీలలో శుక్రవారం హోలీసందర్భంగా చిన్న,పెద్ద తేడాలేకుండా ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ సందడిచేశారు. రాజీవ్చౌక్వద్ద వివిధసంఘాల నాయకులు రంగులు చల్లుకుంటూ సందడిచేశారు. కార్యక్రమంలో వడ్ల రాజయ్య, భూమయ్య, దేవేందర్రెడ్డి, వడ్ల రాములు, జగదీష్,రాజు,బాల్రాజ్, హనుమంతు,లక్ష్మణ్రావు,రాములు,నర్సింలు, భవానిగ్రాఫిక్స్ రవికుమార్,రాజు, వాసవిక్లబ్ సభ్యులు, మాణిక్, మాణిక్ప్రభు, వెంకటసాయి, ప్రభురాజ్, నవతనర్సింలు,ఉప్పరిరాములు,ప్రభాకర్రెడ్డి,సాయి పాల్గొన్నారు.

108 కిలోల గుండును ఎత్తిన సాతిని జ్ఞానేశ్వర్
నారాయణఖేడ్, మార్చి 14, ప్రభాతవార్త:
నారాయణఖేడ్ మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన సాతిని జ్ఞానేశ్వర్ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా హోలీ పండుగ సందర్భంగా 108 కిలోల గుండు రాయిని ఎత్తడం జరిగింది. గుడి చుట్టూ ప్రదక్షిణలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమాధానం చెప్పలేక సస్పెండ్ చేయడం సరికాదు

విలేకరులతో మాట్లాడుతున్న నూనె కుమార్

కొండపాక, మార్చి 14, ప్రభాతవార్త:
అసెంబ్లీలో మాజీమంత్రి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కాగ్రెస్ పార్టీ అసెంబ్లీ నుండి సస్పెండ్చేయడం సరైననిర్ణయం కాదని బిఆర్ఎస్ కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్యాదవ్ విమర్శించారు. శుక్రవారం దుద్దెడలో అయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ తప్పుడుహామీలతో గద్దెనెక్కి అసెంబ్లీలో సైతం గవర్నర్ ప్రసంగంలో అసత్యాలను మాట్లాడించడం సిగ్గు చేటన్నారు. అబద్దల పునాదుల మిద ఎంతో కాలం ప్రభుత్వాన్ని నడపలేరని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవెర్చకుండా ప్రతిపక్ష పార్టీ నాయకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అధికారం ఉందని వీర్రవిగితే ప్రజల చెతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికార పార్టీ చేస్తున్న మోసాలను ఎండగట్టడానికి సిద్దంగా ఉన్నరని తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మల్లమారి రవీందర్, సున్నం భాస్కర్, పాతకోటి లింగం, సాదుపల్ల కనకసేన, చిక్కుడు భాను, పల్లె బాబు, కెమ్మసారం శ్యామ్, ఎండి మగ్దుమ్ తదితరులు పాల్గొన్నారు.

వర్గల్లో హోలీ పండుగ సంబరాలు
వర్గల్, మార్చి 14, ప్రభాతవార్త:
వర్గల్ మండలవ్యాప్తంగా హోలీపండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ వేడుకలు జరుపుకున్నారు. గ్రామాల్లో కులమత బేధాలు లేకుండా చిన్నా పెద్దా అందరూ హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు.

హోలీ రంగేళి

చాట్లపల్లిలో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు

జగదేవ్పూర్, మార్చి 14, ప్రభాతవార్త:
జగదేవ్పూర్ మండలకేంద్రంతో పాటు చాట్లపల్లి, వట్టిపల్లి, మునిగడప, తీగుల్నర్సాపూర్ తదితర గ్రామాల్లో ప్రజలు హోలీపండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామాల్లో చిన్నాపెద్దా తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ రంగేళీ అని ఆనందాన్ని వ్యక్తచేశారు.

తపాలా లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యనారాయణ
బెజ్జంకి, మార్చి 14, ప్రభాతవార్త:
మండలపరిధిలోని దాచారంగ్రామ శివారులోగల స్వయంభూ శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతరసందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధిలోభాగంగా విద్యుత్సరఫరాతోపాటు విద్యుత్దీపాలను అందజేసినందుకు ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయకమిటీ సభ్యులు శాలువాతో ఘనంగాసత్కారించారు. అలాగే బేగంపేటగ్రామంలోగల సంగమేశ్వర ఆలయంలో నిర్వహించే అనందయ్య జాతర మహోత్సవానికి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఒగ్గు దామోదర్,ముక్కిస రత్నాకర్రెడ్డి, చిలువేరు శ్రీనివాస్రెడ్డి, బైర సంతోష్, పులి సంతోష్, చెన్నారెడ్డి, సమీకృత్ పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన ఆశం దస్తగిరి దర్గా
చౌటకూరు, మార్చి 14, ప్రభాతవార్త:
ఈనెల 16వ తారీఖు నుంచి మండల కేంద్రమైన చౌటకూరులో వెలిసిన ఆశం దస్తగిర్ దర్గా ఉత్సవాలను పురష్కరించుకుని దర్గాను అందంగా (రంగులు అద్ది విద్యుత్ దీపాలతో) ముస్తాబు చేశారు. దర్గా ఉత్సవాలకు అన్నసాగర్ పీఠాధిపతి ఖలీల్ హుస్సేన్, జోగిపేటకు చెందిన ఆధ్యాత్మికగురువు డాక్టర్ రజాక్ అలీలు ముఖ్య అతిథులుగా హాజరువుతున్నట్లు ఉత్సవ నిర్వాహకులు ఆహ్మద్ అలీ, ఉర్ప్ నారాయణగౌడ్ పేర్కొన్నారు. ప్రజలు పెద్దసంఖ్యలో దర్గాకు చేరుకుని ఉత్సవాలను విజయవంతంచేయాలని నిర్వాహకులు సూచించారు.

సహజసిద్ధ రంగులతో ఘనంగా హోలీ
కొండపాక, మార్చి 14, ప్రభాతవార్త:
కొండపాక, కుకునూరుపల్లి మండలాల పరిధిలోని లకుడారం, కుకునూరుపల్లి, తిప్పారం, చిన్నకిష్టాపూర్, దుద్దెడ, సిర్సనగండ్ల, దమ్మక్కపల్లి, కొండపాక, అంకిరెడ్డిపల్లి, బందారంతోపాటు అన్నిగ్రామాల్లో హోలిపండుగను శుక్రవారం ఘనంగ జరుపుకున్నారు. ఈహోలిపండగరోజు కెమికల్స్ కలిపిన రంగులుకాకుండా సహజసిద్ధంగా సంప్రదాయకమైన రంగులు చల్లుకుంటూ రోజంతా సందడిగా, సంతోషంగా కనిపించారు.

ప్రభుత్వాసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్లకు సన్మానం

ల్యాబ్ టెక్నీషియన్ రమేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గజ్వేల్, మార్చి 14, ప్రభాతవార్త:
గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్లుగా పనిచేస్తున్న వారిని ల్యాబ్ టెక్నీషియన్ల డే సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ సాయికిరణ్లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత భయంకరమైన పరిస్థితులకు ఎదురొడ్డి ప్రమాదకర వైరస్, బ్యాక్టీరియాలతో ప్రత్యక్షంగా పోరాడుతూ రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంలో అవిశ్రాంతంగా పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల కృషి అభినందనీయమన్నారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగులు శ్రీలత, జీవన, సాగర్, జోసెఫ్, సౌందర్య, దొడ్డి రమేష్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నర్సులు, ఫార్మాసిస్టులు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలలో ఘనంగా ఫ్రై డే వేడుకలు

గణిత విభాగం ప్రాధాన్యతను వివరిస్తున్న అధ్యాపకులు

వర్గల్, మార్చి 14, ప్రభాతవార్త:
వర్గల్ మండలకేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం గణిత విభాగం ఫ్రై డే నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ట్రస్ హంట్ గేమ్ (నిధి వేట)ను నిర్వహించగా విద్యార్థులు ఈ గేమ్లో చురుకుగా పాల్గొన్నారు. కళాశాల ప్రధాన అధ్యాపకులు గడ్డం భాస్కర్రావు మాట్లాడుతూ ఫ్రై డే ప్రాముఖ్యతను నిత్య జీవితంలో గణితం చేసే అద్భుతాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గజ్వేల్లో ఘనంగా హోలీ వేడుకలు

హోలీ వేడుకల్లో రంగులు చల్లుకుంటున్న వంటేరు ప్రతాప్రెడ్డి

గజ్వేల్, మార్చి 14, ప్రభాతవార్త:
గజ్వేల్ పట్టణంలో శుక్రవారం హోలీ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు, చిన్నారులు పెద్దఎత్తున రంగులు చల్లుకుంటూ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ఖాన్తో పాటు మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊడెం శ్రీనివాస్రెడ్డి, జంగం రమేష్గౌడ్, కొనమైన కన్నాయాదవ్, శ్రావణ్కుమార్, అరుణ్కుమార్, నంగునూరి సత్యనారాయణ, ఏఎంసి డైరెక్టర్ యాదగిరి, నర్సింహ్మారెడ్డి, శివులు, గుండు లక్ష్మణ్, నక్క రేగొండ, గుంటుకు శ్రీనివాస్లు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

వంటగులో పాల్గొన్న వంటేరు ప్రతాప్రెడ్డి...
ఉమ్మడిమెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిలు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. వంటేరు ప్రతాప్రెడ్డితోపాటు మాజీ వైస్చైర్మన్ జకియొద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, పంగ మల్లేశం, గోపాల్రెడ్డి, గుంటుకు రాజు, గగిశెట్టి రవీందర్, మర్కంటి కనకయ్య, మామిడి శ్రీధర్, గొడుగు జ్యోతి స్వామి, శ్రీనివాస్రెడ్డి, కటికె శ్రీను, దయానందరెడ్డి, కరీం, బీరయ్య, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు
కొల్చారం, మార్చి 14, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన కొల్చారంతో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం హోలీ పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రంగంపేట, యనగండ్ల, పైతర, తుక్కాపూర్, కోనాపూర్, మాందాపూర్, సంగాయిపేట, చిన్న ఘనపూర్, కిష్టాపూర్, రాంపూర్, పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్, అప్పాజీపల్లి, అంసాన్ పల్లి, జలాల్పూర్, పోతిరెడ్డిపల్లి, కొంగోడు, వరిగుంతం తదితర గ్రామాల్లో చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ ఒకరి పై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

జహీరాబాద్లో హోలీ వేడుకలు

తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

జహీరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:
జహీరాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో శుక్రవారం హోలి వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. గురువారంరాత్రి యువకులు కేరింతలుకొడుతూ కాముని దహనం చేసి శుక్రవారం ఉదయం నుంచి వీధుల్లో తిరిగాడుతూ రంగులు చల్లుకుంటూ పండగను పసందుగా జరుపుకున్నారు. పట్టణంలోని బంజారా భవన్లో జరుపుకున్న హోలి వేడుకల్లో బంజారా ఎంప్లాయిస్ సేవా సమితి నాయకులు పాల్గొని పండగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సిద్దార్థ పాఠశాలలో తపస్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలి వేడుకల్లో తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు దత్తాత్రేయ, మల్లయ్యస్వామి, విద్యార్థులు పాల్గొని రంగులు చల్లుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలి పండగ, రంజాన్ మాసం శుక్రవారం ఒకే రోజు కావడంతో పట్టణంలో ప్రార్థన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు.

పాపన్నపేట మండలంలో ఘనంగా హోలి వేడుకలు

పాపన్నపేటలో హోలీ సంబరాలు జరుపుకుంటున్న ప్రజలు

పాపన్నపేట, మార్చి 14, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన పాపన్నపేటతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం హోలి వేడుకలను ఆనందోత్సవాలతో రంగులు చల్లుకుంటూ ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ఉదయం నుంచి చిన్నాపెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంబరాలను సంతోషంగా జరుపుకున్నారు. పాపన్నపేటలో యువకులు డప్పు చప్పుళ్ల మధ్య, బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుకు వెళుతూ రంగులు చల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలి పండగ ప్రశాంతంగా జరిగిలా ఎసై శ్రీనివాస్గౌడ తన సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.

మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

ఎర్రవల్లిలో హోలీ సంబరాలు జరుపుకుంటున్న యువకులు

మర్కుక్, మార్చి 14, ప్రభాతవార్త:
హోలీ పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా కులమతాలకు అతీతంగా మహిళలు, యువకులు, పిల్లలు, పెద్దలు అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందోత్సవాలమధ్య హోళీపండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి, నర్సన్నపేట, గణేష్పల్లి, అంగడికిష్టాపూర్, చేబర్తి, పాతూర్, ఇప్పలగూడెం, పాములపర్తి, మర్కుక్, భవానందపూర్, శివారువెంకటాపూర్, కర్కపట్ల, దామరకుంట, కాశిరెడ్డిపల్లి, వర్ధరాజ్పూర్తో పాటు పలు గ్రామాల్లో హోళీసంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్పిటిసి మంగమ్మ రాంచంద్రం, మాజీ వైస్ ఎంపిపి బాల్రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, పలు గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా హోలీ జరుపుకున్న చిన్నారులు

హోలీ వేడుకల్లో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు

గజ్వేల్ టౌన్, మార్చి 14 ప్రభాతవార్త:
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్పరిధిలోని 13వవార్డు వాసవినగర్లో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా, యువతీయువకులు రంగులు చల్లుకున్నారు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగితేలారు. చిన్నారులంతా హోలీ సందర్భంగా ఎంతో సందడి చేశారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు ఆధ్వర్యంలో హోలీ పండుగ సంబరాలు నిర్వహించగా యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని రంగులుచల్లుకున్నారు.

ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు
గజ్వేల్, మార్చి 14, ప్రభాతవార్త:
గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్ల ఆధ్వర్యంలో శుక్రవారం గజ్వేల్లో నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే రాష్ట్ర ఆదర్శ మహిళా అవార్డు అందుకున్న కొన్నె జయమ్మను ముదిరాజ్ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు తలారి బిక్షపతి, గుంటుకు శ్రీనివాస్, శ్రీరాం నర్సింలు, రాగుల రాజు, హేమ సురేష్, వెంకటయ్య, లింగ సత్యనారాయణ, నిమ్మకాయల గణేష్, శేఖర్, నవీన్, నర్సింలు, మధు, నాగరాజు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ యువ నాయకుడు మృతి
హత్నూర, మార్చి 14, ప్రభాతవార్త:
హత్నూర మండలం షేర్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు కే శివారామకృష్ణ శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగంలో విభాగంలో చురుకైన కార్యకర్తగా ఎమ్మార్పీఎస్ లో కీలక పాత్ర పోషిస్తూ మండలంలో మంచి గుర్తింపు పొందిన శివరామకృష్ణ మృతి పట్ల బిఆర్ఎస్ కాంగ్రెస్ సిపిఎం పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియలు స్వగ్రామం షేర్ఖాన్పల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు గొల్ల మురళి యాదవ్ తదితర నాయకులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతునికి ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నాడని గ్

జోగిపేటలో ఘనంగా హోలీ పండగ



బృందావన్ కాలనీలో హోలీపండగ జరుపుకున్న కాలనీవాసులు

జోగిపేట, మార్చి 14, ప్రభాతవార్త:
జోగిపేటలో హోలీ పండగను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కామదహనం కార్యక్రమం బుధవారంరాత్రి చేపట్టినప్పటికీ హోలీ పండగను మాత్రం శుక్రవారం జరుపుకున్నారు. హోలీ పండగ సందర్భంగా చిన్న పెద్ద అనే తేడాలేకుండా ఉదయంనుంచే వీధులన్నీ రంగులమయంగా మారిపోయాయి. వీధివీధిలో చిన్నారులు ఎక్కువగా రంగులు చల్లుకొని హోలీ పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. జోగిపేటలో ధార్మిక సేవసంస్థ ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ వద్ద వేదిక ఏర్పాటుచేసి ప్రకృతిసిద్ధమైన రంగులతో అన్నిపార్టీల నాయకుల మధ్య హోలీ పండగను జరుపుకోవటంతోపాటు హోలీ పండగ ప్రత్యేకతను ప్రజలకు వివరించారు. అలాగే కాంగ్రెస్, బిజెపి నాయకులు జోగిపేటపట్టణంలో ప్రధాన రహదారులగుండా తిరుగుతూ రంగులుచల్లుకుంటూ హోలీ పండగను జరుపుకున్నారు. పట్టణంలోని బృందావన్‌కాలనీలో కాలనీవాసులంతా ఆడామగా, చిన్నాపెద్దా అంతాకలసి హోలీపండగను జరుపుకున్నారు. ధార్మికసేవా సంస్థవారు జోగిపేటపట్టణంలోని పోలీస్‌స్టేషన్‌కువెళ్లి వారికి హోలీ శుభాకాంక్షలు తెలపటంతోపాటుగా వారిక రంగులుపూసారు. ఈ హోలీ పండగ అందరి కలలను సాకారంచేయాలని పలువురు అభిలషించారు.

ఘనంగా హోలీ సంబరాలు

హోలీ పండుగను జరుపుకుంటున్న యువకులు

చిన్నశంకరంపేట, మార్చి 14, ప్రభాతవార్త:
మండలవ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఒకరికి ఒకరు రంగులుచల్లుకుంటూ సందడిచేశారు. గురువారం హోలీపండుగ సందర్భంగా ఉదయంనుంచే యువతీయువకులు, విద్యార్థులు వీధుల్లో రంగులుచల్లుకుంటూ ఒకరికొకరు పూసుకుంటూ కేరింతలుకొడుతూ ఆనందంగా హోలీ పండుగను జరుపుకున్నారు.

హవేలిఘనపూర్‌లో...
హవేలిఘనపూర్ మండలవ్యాప్తంగా ఆయాగ్రామాలలో బుధవారంరాత్రి కామదహనంచేశారు. యువకులు, చిన్నారులు ఒకరికొకరు రంగులుపూసుకొని హోలీసంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు, యువకులు హోలీ కేరింతలతో అంగరంగవైభవంగా జరుపుకున్నారు.

చేర్యాలలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

చేర్యాలలో హోలీ సంబరాలు జరుపుకుంటున్న చిన్నారులు, యువకులు

చేర్యాల, మార్చి 14, ప్రభాతవార్త:
చేర్యాలమండలంలో హోలీసంబరాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సాహాలమధ్య శుక్రవారం చిన్నారులు, యువతీయువకులు, మహిళలు, పెద్దలందరు ఉత్సాహంగా హోలీ వేడుకల్లో మునిగిపోయారు. పల్లె, పట్టణాల్లో ఏవీధుల్లో చూసినా చిన్నారుల హోలీవేడుకలు కనువిందుచేశాయి. చిన్నా, పెద్దా తేడాలేకుండా రంగులుచల్లుకుంటూ ఆనందాలలో మునిగి తేలిపోయారు. ఈ ఉత్సవాల్లో ఆవుశర్ల చంద్రమౌళి, నాయకపు గంగాధర్, పాశికంటి నాగరాజు, చింతల అశోక్, తాడెం ప్రశాంత్, బూనాద్రి కిషన్, రాళ్ళబండి భాస్కర్, చంద శ్రీకాంత్, కాసుల భరత్, బొంగోని భాస్కర్ తదితరులు ఉన్నారు.

బసవేశ్వరాలయంలో హోలీ సంబరాలు

బసవేశ్వర ఆలయం వద్ద కామదహనం చేస్తున్న వీరశైవులు

సదాశివపేట, మార్చి 14, ప్రభాతవార్త:
పట్టణంలోని శ్రీ మహాత్మా బసవేశ్వరుడి ఆలయ ఆవరణలో వీరశైవలింగ సమాజం ఆధ్వర్యంలో హోలీవేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం తెల్లవారుజాము 5గంటలకు కామదహనంచేసి బసవేశ్వర మందిరంలో పూజా కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు నిర్వహించి రంగులుచల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలిపుతూ ఉత్సవాన్ని ఉత్సాహంగాజరుపుకున్నారు. కార్యక్రమంలో కార్యనిర్వాహఖఅధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు న్యావాది వీర మహేందర్, సమాజ సభ్యులు అన్మిశెట్టి రాచప్ప, కాశెట్టి రమేష్, సిందోల్ రవి, బిక్కనూరు సురేష్, దేశెట్టి శేఖర్, మోకిలా శేఖర్, షాబాద్ వీరన్న, దుద్దాల విశ్వనాథ్, ప్రవీణ్, లోకేష్, మల్లేశం, వీరు,వైద్యనాథ్, నర్సింలు, నాగు పాల్గొన్నారు.

హోలీ వేడుకల్లో ఎమ్మెల్సీ దంపతులు

రామచంద్రాపురం, మార్చి 14, ప్రభాతవార్త:
హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి, కుటుంబ సభ్యులతోకలిసి రామచంద్రాపురం కాలనీవాసులతో రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా ప్రజలకు అంజిరెడ్డి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

హోలీ వేడుకలు జరుపుకుంటున్న ఎమ్మెల్సీ అందజిరెడ్డి దంపతులు

శనిగరం ప్రాజెక్టు కాలువలు పూడ్చిన పలువురు గ్రామస్థులు

కోహెడ, మార్చి 14, ప్రభాతవార్త:
సాక్షాత్తు రవాణాశాఖమంత్రి పొన్నంప్రభాకర్‌గౌడ్, జిల్లాకలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి చెప్పినా గ్రామస్థులు పట్టించుకోవడంలేదు. ఇటీవల పర్యటనకువచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు కోహెడ మండలనవింజపల్లి, రాంచంద్రాపూర్ రైతులు తమ పంటలు ఎండిపోతున్నాయని శనిగరం ప్రాజెక్టు నుంచి మోమతుమ్మెదవాగుద్వారా విడుదలచేయాలని వినతిపత్రం అందించారు. మంత్రి ఆదేశాలతో స్పందించిన జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ ఈఈ,డీఈకి పంటలు ఎండకుండా తక్షణమే నీటిని విడుదల చేయాలని ఆదేశాలిచ్చారు. కానీ మా ఊరు ప్రాజెక్టు నుంచి ఇతరగ్రామాలకు నీటిని విడుదల చేయమని బిఆర్ఎస్ నాయకులు నీరువచ్చే కాలువలలో బండరాళ్లు, మట్టినివేసి కాలువలు పూడ్చివేశారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈవిషయంపై అధికారులను సంప్రదించగా నీటి కాలువలు ధ్వంసం చేసిన వారిపై చర్యలుతీసుకుంటామని పోలీసులకు సమాచారం అందించమన్నారు. కాగా మంత్రి, కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినా కొందరు లెక్కచేయకుండా ప్రవర్తించి పంటలు ఎండేలాచేస్తున్నారని మండిపడుతున్నారు. నీటివిడుదల నిలిపివేస్తే సుమారు 3గ్రామాల్లో 500 ఎకరాలలో వరి పంట ఎండిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



శనిగరం ప్రాజెక్టు కాలువలు పూడ్చిన వేసిన దృశ్యం

హోలీవేడుకల్లో రంగులు చల్లుకున్న కార్పొరేటర్

హోలీ వేడుకల్లో కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, మార్చి 14, ప్రభాతవార్త:
హోలీపండగను రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో శుక్రవారం ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లోభాగంగా కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కుటుంబసభ్యులతో కలిసి కాలనీల్లో తిరుగాడుతూ రంగులుచల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర ఫిషర్‌మెన్ చైర్మన్‌ని సన్మానించిన గంగపుత్రులు

ఫిషర్‌మెన్ చైర్మన్ సన్మానిస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:
జిల్లాలోని కొండాపూర్ గంగపుత్రసంఘం సభ్యులు తెలంగాణరాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను హైదారాబాద్‌లో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఫిషర్మెన్ ప్రధానకార్యదర్శి గుండు వెంకటేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగాసత్కరించారు. గ్రామంలో గంగపుత్రులకు సొసైటీలో సభ్యత్వాలు లేనందున సభ్యత్వాలు ఇప్పించాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గంగపుత్రులకు ఎలాంటి సమస్యలున్నా తనదృష్టికి తేవాలని పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజ్జ లక్ష్మణ్, నర్సయ్య, యేసు రత్నం, మల్లయ్య, కనకయ్య, నవీన్, దాసు, గంగపుత్రులు పాల్గొన్నారు.

సిపిఐలో చేరిన కానుగుల రమణాకర్



సిపిఐ పార్టీలో చేరుతున్న కానుగుల రమణాకర్

గజ్వేల్ టౌన్, మార్చి 14, ప్రభాతవార్త:
హుస్నాబాద్ మండలకేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ఆధ్వర్యంలో గజ్వేల్ బిఎస్పీ నాయకుడు కానుగుల రమణాకర్ సిపిఐపార్టీలో చేరగా జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వణేష, కిష్టాపురం లక్ష్మణ్, గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా హోలీ సంబరాలు

మనూర్, మార్చి 14, ప్రభాతవార్త:
మండలకేంద్రమైన మనూర్‌తోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లో శుక్రవారం హోలీని సంబరంగా జరుపుకున్నారు. ఉదయంనుంచి గ్రామాల్లో చిన్నారులు, యువకులు కేరింతలతో ప్రజలపై రంగులుచల్లి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

మనూర్‌లో హోలి పండగను జరుపుకుంటున్న యువకులు

హద్నూర్ దత్తగిరి ఆశ్రమంలో పల్లకీసేవ

-పాదయాత్రకు వీడ్కోలు పలికిన గ్రామభక్తులు

దత్తగిరి ఆశ్రమంలో పూజలు చేస్తున్న భక్తులు, పాదయాత్రికులు

న్యాల్‌కల్, మార్చి 14, ప్రభాతవార్త:
మండలంలోని హద్నూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో శుక్రవారం ఉదయం పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ 1008మహంత్ మహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ నేతృత్వంలో వేదపాఠశాల విద్యార్థులు వేదమంత్రాలు వల్లిస్తుండగా గ్రామభక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారంరాత్రికి గ్రామానికిచేరుకున్న పాదయాత్ర పల్లకిసేవ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో విడిదిచేశారు. పాదయాత్రికులకు, గ్రామ భక్తులకు గ్రామస్థుల సహకారంతో అన్నదానవితరణ నిర్వహించారు. గ్రామం నుంచి పాదయాత్ర పల్లకిసేవలను శ్రీపాదవల్లభ దిగంబరా అనే నామస్మరణ చేస్తూ గ్రామస్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. మండలంలోని న్యామతాబాద్ చౌరస్తా (గంగ్వార్-అల్లాదుర్గం రోడ్డు)వద్ద పాదయాత్ర పల్లకిసేవకు న్యామతాబాద్ గ్రామభక్తులు ఘనంగా స్వాగతంపలికి పాదయాత్రికులకు అల్పాహారం అందచేశారు. గంగ్వార్ చౌరస్తా, మిర్జాపూర్(బి), మల్కాపూర్ చౌరస్తాల వద్ద పాదయాత్ర పల్లకిసేవను దర్శించుకుని యాత్రికులకు వీడ్కోలు పలికారు.

కైలాసగిరి చేరుకున్న పాదయాత్ర పల్లకీసేవ

-పల్లకీసేవకు జహీరాబాద్‌లో ఘనంగా ఆహ్వానం

జహీరాబాద్ కైలాసగిరికి చేరుకున్న పాదయాత్ర పల్లకీసేవ

జహీరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:
46వ వార్షిక అమరతిథిని పురస్కరించుకుని మనూర్ మండల పరిధిలోని బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమంనుంచి ప్రారంభమైన పాదయాత్ర పల్లకీసేవ మనూర్, నారాయణఖేడ్, రాయికోడ్, న్యాల్‌కల్ మండలాల మీదుగా శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని కైలాసగిరి ఆలయానికి చేరుకుంది. జహీరాబాద్ పట్టణానికి చేరుకున్న పాదయాత్ర పల్లకిసేవకి పట్టణవాసులు ఘనంగా స్వాగతంపలికారు. పాదయాత్ర పల్లకిసేవ కైలాసగిరి ఆలయానికి చేరుకుని ఆలయంలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు.

చదువుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుంది

-ఎంఈవో సత్తు యాదవరెడ్డి



పాఠశాల వార్షికోత్సవంలోపాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయుల దృశ్యం

చిన్నకోడూరు, మార్చి 14, ప్రభాతవార్త:
చదువుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని ఎంఈవో సత్తు యాదవరెడ్డి అన్నారు. మండలపరిధిలోని కమ్మర్లపల్లిలో నిర్వహించిన ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో ఆయనపాల్గొని మాట్లాడారు. గ్రామంలోని ప్రతివిద్యార్థి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వపాఠశాలలో మధ్యాహ్నభోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులతోపాటు నాణ్యమైనవిద్య అందుతుందన్నారు. హెచ్ఎం పానుగంటి నరసింహాచారి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ భాస్కర్, రాజు, ఉపాధ్యాయులు రామకృష్ణ, రేణకు, దీప్తి, మమత, అమ్మద ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ స్వప్న, మాజీ ఎస్ఎన్‌సి చైర్మన్ యాదగిరి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అనంతపద్మనాభస్వామి కళ్యాణం

అనంతపద్మనాభస్వామి జాతర మహోత్సవాలు



మాజీ ఎమ్మెల్యే హన్మంతరావును సన్మానిస్తున్న ఆలయకమిటీ బాధ్యులు

పాపన్నపేట, మార్చి 14, ప్రభాతవార్త:
మండలపరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కొలువున్న శ్రీ అనంతపద్మనాభస్వామి జాతర మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భూదేవి సమేత అనంతపద్మనాభస్వామి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరుపుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఏడుపాయల వనదుర్గాభవానీదేవి ఆలయం తరపున ఆలయ అర్చకులు, సిబ్బంది స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే హన్మంతరావును ఆలయకమిటీ బాధ్యులు సాదరంగా స్వాగతంపలికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి హన్మంతు కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు గోవింద్‌నాయక్, కొత్లపల్లిసొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, మాజీ జడ్పీటిసి సభ్యులు మల్లప్ప, బైండ్ల సత్యనారాయణ, నాయకులు సందీప్, సంతోష్ గౌడ్, అజయ్, కుమార్, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోలీ వేడుకలు

హోలీ వేడుకలలో చిన్నారుల దృశ్యం

హుస్నాబాద్‌రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:
హుస్నాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా శుక్రవారం హోలీవేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న,పెద్ద తేడాలులేకుండా అన్నివర్గాల ప్రజలు రంగులు చల్లుకుంటూ కేరింతలుకొడుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హుస్నాబాద్ మండలంతో పాటు ఆయా గ్రామాలలో సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసుకుని మహిళలు, పురుషులు, చిన్న,పెద్ద తేడాలు లేకుండా నృత్యాలు చేశారు. ఇక చిన్నారుల ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. గ్రామాలలోసైతం మహిళలు ఈహోలీ వేడుకలను ఘనంగా జరుపుకుని సంతోషం వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాలలో యువత డప్పుచప్పుళ్లతో వీధుల్లోతిరుగుతూ వేడుకలు నిర్వహించుకున్నారు. హోలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

హోలీవేడుకలలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్

హోలీవేడుకలలో మున్సిపల్ మాజీచైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్, మహిళలు

హుస్నాబాద్‌టౌన్, మార్చి 14, ప్రభాతవార్త:
హుస్నాబాద్ పట్టణకేంద్రంలో శుక్రవారం అన్నివార్డులలో హోలీ వేడకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని శివాజీనగర్‌లో ఏర్పాటు చేసిన వేడుకలలో మున్సిపల్ మాజీచైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, మాజీ వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డిలతో కలసి హాజరై ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కాలనీలోని మహిళలతో కోలాటం ఆటలు ఆడడంతోపాటు సౌండ్‌బాక్సులు ఏర్పాటుచేసి నృత్యాలుచేసి అందరిని అలరించారు. ఈవేడుకల్లో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు బోజు రమదేవిరవిందర్, వాల సుప్రజ నవీన్‌రావుతోపాటు హేమలత, సుచిత్ర, విజయ, రజితతోపాటు కన్యా కుమారి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రూప్1లో 103వ ర్యాంక్ అభ్యర్థిని సత్కరించిన మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్



ఉత్తమఫలితాలు సాధించిన అభ్యర్థిని సత్కరిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్

హుస్నాబాద్‌రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:
హుస్నాబాద్ మున్సిపల్ మాజీవైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్ రెడ్డిల కుమారుడు మణికంఠేశ్వర్‌రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్1 ఫలితాలలో 103వ ర్యాంకు సాధించడంపట్ల హర్షం వ్యక్తంచేస్తూ శుక్రవారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్‌చైర్మన్‌తోపాటు మాజీకౌన్సిలర్ బోజు రమాదేవి రవిందర్, తిరుమల్‌రెడ్డి, వెంకటయ్య, మాధవరెడ్డి, ఎండి అయూబ్‌లున్నారు.

టీబేస్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

హోలీ వేడుకలు జరుపుకుంటున్న బంజారాలు

జహీరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:
జహీరాబాద్ పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలోని బంజారా భవన్‌లో శుక్రవారం టీ బేస్ ఆధ్వర్యంలో హోలి వేడుకలను కనుల పండువగా జరుపుకున్నారు. ఆట పాటలతో బంజారాల సంస్కృతి సాంప్రదాయాలతో రంగులు చల్లుకుంటూ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో టీ బేస్ నాయకులు, బంజారా నాయకులు పాల్గొన్నారు.

మనోవేదనతో యువకుడి ఆత్మహత్య

చిన్నశంకరంపేట, మార్చి 14, ప్రభాతవార్త:
మనోవేదనతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధి మదూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం, మదూర్ గ్రామానికి చెందిన శివరాజ్(24), వ్యవసాయంచేసుకుంటూ జీవనంసాగిస్తున్నాడు. గురువారంసాయంత్రం శివరాజ్ కౌలుకుతీసుకున్న పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్తున్నానని చెప్పి ఇంటినుండి వెళ్లాడు. అర్థరాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో శివరాజ్‌తండ్రి యాదగిరి, కౌలుకు ఇచ్చిన పొలం యజమాని సత్యనారాయణ కలిసి అర్థరాత్రి పొలంవద్దకు వెళ్లిచూడగా శివరాజ్ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకుపాల్పడ్డాడు. గత కొంతకాలంగా వివాహం కావడంలేదని మనోవేదనకు గురవుతుండేవాడని, తనకన్న చిన్నవాళ్లకు వివాహం అవుతుండటం, తనకు పెళ్లిసంబంధం కుదరకపోవడంతో మనోవేదనతో తనకుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి తెలిపారు. మృతునితండ్రి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుండెపోటుతో మాజీ ఎంపిటిసి మృతి

ములుగు, మార్చి 14, ప్రభాతవార్త:
మండలపరిధిలోని కొట్యాలగ్రామ మాజీ ఎంపిటిసి కొమ్ము శ్రీనివాస్ గుండెపోటుతో గురువారంరాత్రి మృతిచెందారు. గతకొద్దిరోజులుగా గుండె నొప్పితో బాధపడుతున్న ఆయన లక్ష్మక్కపల్లిలోని ఆర్‌విఎం ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆసుపత్రినుండి ఇంటికివచ్చిన శ్రీనివాస్ కొద్దిరోజులకే పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు శ్రీనివాస్‌కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢసంతాపం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ మృతి తీరనిలోటని, ఆయన చేసినసేవలను గుర్తుచేసుకున్నారు.